# టిటిడి సంస్కరణలు భేష్

- శాసనసభ ప్రివిలేజస్ కమిటీ కితాబు

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

టిటిడి సంస్కరణలు, ధార్మిక సేవలు భేషుగ్గా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రివిలేజస్ కమిటీ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి కితాబిచ్చారు. రెండో రోజు మంగళవారం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో టిటిడి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. టిటిడి ఇఒ కె.ఎస్.జవహర్‌రెడ్డి, అదనపు ఇఒ ఎ.వి.ధర్మారెడ్డి, జెఇఒ బసంతకుమార్ టిటిడిలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాన్య యాత్రికులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, కోవిడ్ నేపథ్యంలో కేంద్రం నిర్ణయం మేరకు తీర్థం, శఠారి ప్రారంభించలేదని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పర్యటనలో హక్కులకు భంగం కలగకుండా దేవస్థానం నిబంధనల మేరకు సౌకర్యాలు కల్పించాలన్నారు. రెండు రోజుల పర్యటనలో కమిటీకి ఎలాంటి అభ్యర్థనలూ రాలేదని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు మల్లాది విష్ణు, ఎస్.వెంకట చిన్నఅప్పలనాయుడు, వి.వరప్రసాద్‌రావు, శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.

# శ్యామ్‌పిస్టన్స్ కార్మికుల ధర్నా

**ప్రజాశక్తి - రణస్థలం (శ్రీకాకుళం)**

అక్రమ సస్పెన్షన్లు, తొలగింపులను నిరసిస్తూ శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం వరిశాంలోని శ్యామ్‌క్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ ప్లాంట్-2 వద్ద కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు మాట్లాడుతూ కార్మికులందరినీ శ్యామ్‌పిస్టన్స్ యాజమాన్యం ఈ నెల రెండో తేదీన 13 మంది కార్మికులకు అక్రమంగా సస్పెండ్ చేసిందని, దీన్ని ప్రశ్నించిన 600 మంది కార్మికులను ఈ నెల నాల్గో తేదీ నుంచి యాజమాన్యం అన్యాయంగా రోడ్డుపైకి నెట్టివేసిందని తెలిపారు. డిసెంబరులోపు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ నేటికీ చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. 27 ఏళ్లుగా కార్మికుల కష్టార్జితంతో వేల కోట్ల లాభాలను ఆర్జించిన యాజమాన్యం నేడు అమానుషంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. యూనియన్‌తో వెంటనే చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.భోగేష్, ఎస్.వి.రమణ, ఎస్.శివ, ఎం.రమణ పాల్గొన్నారు.

**దక్షిణమధ్య రైల్వే**
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

**ఒపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్ఎం/పనులు/బిజడ్‌వి/01/2021 తేది.15.01.2021**

భారత రాష్ట్రపతి తరపున దిగువసంతకందారుడు ప్రతిదానికి ఎదురుగా పేర్కొన్న తేది మరియు 15-00 గం.ల వరకు దిగువపనులకు ఇ-టెండర్‌లు కోరడమైనది.

**క్ర.సం: 1 టెండర్ నం:** ఇ-01-తూర్పు-2021 **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-I: రాయనపాడు-డబ్ల్యుడబ్ల్యుఎస్ కాలనీలో స్టాఫ్ క్వార్టర్స్ టైప్-I & టైప్-II మరియు డబ్ల్యుడబ్ల్యుఎస్‌లో మురుగునీటి పైప్ లైన్స్‌కు మరమ్మత్తులు. ఎస్‌డబ్ల్యు-II: సత్యనారాయణపురం-తూర్పు & పడమర కాలనీల యొక్క క్వార్టర్ల నం.టైప్-II 10-145, 176-203 కొరకు నీటి సరఫరా పైప్ లైన్స్, తలుపులు, కిటికీలు, దోమల తెర, వెనుక పక్క భద్రత గ్రిల్స్, దెబ్బతిన్న ఫ్లోర్ వగైరా.లకు మరమ్మత్తులు. **పూర్తిచేయుకాలం:** 9 (తొమ్మిది) నెలలు **టెండర్ విలువ:** రూ.1,51,21,982/-, **బయనా:** రూ.2,25,600/- **ముగింపు తేది:** 27-01-2021

**క్ర.సం: 2 టెండర్ నం:** ఇ-02-ఈస్ట్-2021 **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: విజయవాడ డివిజన్‌లో అల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ ఎక్విప్‌మెంట్ ద్వారా రెయిల్/వెల్డ్/ఎస్ఇజె/స్విచ్ టెస్టింగ్‌తో సహాయక పనుల మోయుటకు. **పూర్తిచేయుకాలం:** 24 (ఇరవై నాలుగు) నెలలు **టెండర్ విలువ:** రూ.3,69,41,062/-, **బయనా:** రూ.3,34,700/- **ముగింపు తేది:** 01-02-2021

**క్ర.సం:3 టెండర్ నం:** ఇ-04-నార్త్-2021 **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-I: నిర్భయ ఫండ్ క్రింద సీనియర్ డిఇఎన్/నార్త్/బిజడ్‌వి అధికారపరిధిలో సిసిటి, ఎకెపి, తుని, ఎన్‌డిడి & టిడిడి స్టేషన్‌ల వద్ద సిసిటివి సర్వేలైన్స్ రూమ్‌ల నిర్మాణం/పొడగింపు. ఎస్‌డబ్ల్యు-II: నిర్భయ ఫండ్ క్రింద డిఇఎన్/సెంట్రల్/బిజడ్‌వి అధికారపరిధిలో సిఎల్ఎక్స్, బిపిపి, టిఇఎల్, కెసిసి & ఇఇ స్టేషన్‌ల వద్ద సిసిటివి సర్వేలైన్స్ రూమ్స్ నిర్మాణం/పొడగింపుకు ప్రతిపాదన. ఎస్‌డబ్ల్యు-III: నిర్భయ ఫండ్ క్రింద డిఇఎన్/ఈస్ట్/బిజడ్‌వి అధికారపరిధిలో బివిఆర్ఎం & ఎన్ఎస్ స్టేషన్‌ల వద్ద సిసిటివి సర్వేలైన్స్ రూమ్స్ నిర్మాణం/పొడగింపుకు ప్రతిపాదన. ఎస్‌డబ్ల్యు-IV: నిర్భయ ఫండ్ క్రింద డిఇఎన్/సౌత్/బిజడ్‌వి అధికారపరిధిలో కెవిజడ్ & జిడిఆర్ స్టేషన్‌ల వద్ద సిసిటివి సర్వేలైన్స్ రూమ్స్ నిర్మాణం/పొడగింపుకు ప్రతిపాదన. **పూర్తిచేయుకాలం:** 6 (ఆరు) నెలలు **టెండర్ విలువ:** రూ.85,70,321/-, **బయనా:** రూ.1,71,400/- **ముగింపు తేది:** 01-02-2021

**క్ర.సం: 4 టెండర్ నం:** ఇ-01-సౌత్-2021 **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-I: బిజడ్‌వి డివిజన్- బిజడ్‌వి-జిడిఆర్ సెక్షన్: టిఆర్ఆర్(పి)-ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్-డివిజన్ యొక్క ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్ఎల్ఆర్ సెక్షన్‌లో డిఎన్ లైన్ మీద 158.636 కి.మీ నుండి 160.00 వరకు 1.364కిమీ. ఎస్‌డబ్ల్యు-II: బిజడ్‌వి డివిజన్-బిజడ్‌వి-జిడిఆర్ సెక్షన్: టిఎఫ్ఆర్ (అన్ని ఫిట్టింగ్‌లు): ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్-డివిజన్‌లో వివిధ ప్రదేశాల వద్ద టిఎఫ్ఆర్ (అన్ని ఫిట్టింగ్‌లు): 7.150 కిమీలు మరియు టిఎఫ్ఆర్ (ఇఆర్‌సిలు లేకుండా): 2.953కిమీ. **పూర్తిచేయుకాలం:** 12 (పన్నెండు) నెలలు **టెండర్ విలువ:** రూ.30,92,272/-, **బయనా:** రూ.61,900/- **ముగింపు తేది:** 05-02-2021

1) కాగోరు టెండరుదారులు ఏదైన టెండర్ కొరకు ఏవైనా మార్పులు గమనించుటకు టెండర్ ముగింపు తేది ముందు వరకు వెబ్‌సైట్ "www.ireps.gov.in" చూడవచ్చు.

**డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు),**
**విజయవాడ**

A0048/2021

**తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి**

# ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

- నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఆందోళనలు

తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ

**ప్రజాశక్తి- యంత్రాంగం**

వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం మానవహారాలు, స్కూటర్ ర్యాలీలు చేపట్టారు. 26న చేపటనున్న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన సదస్సులో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వానికి దేశంలోని రైతులు కావాలో.. కార్పొరేట్లు కావాలో తేల్చుకొనేవరకు పోరాటం ఆగదన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటానికి ప్రజల మద్దతు పెరుగుతోందన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా అద్దంకిలో 'నూతన వ్యవసాయ చట్టాలు వాటి ప్రభావం' అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని సంతనూతలపాడు మండలంలో ప్రచారయాత్ర నిర్వహించారు. కొండపిలో కరపత్రాలను ఆవిష్కరించారు. గుంటూరు జిల్లాలో పలు మండలాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. గుండ్లపల్లిలో వ్యవసాయ మహిళా కూలీలు మానవహారం నిర్వహించారు. కర్నూలు జిల్లా నంద్యాలలో రిలే నిరాహార దీక్షలు రెండోరోజు కొనసాగాయి. నెల్లూరులో సమావేశం నిర్వహించారు. చిత్తూరు జిల్లాలోని సత్యవేడులో స్కూటర్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ప్రారంభించారు.

# మాజీ మంత్రి దేవినేని ఉమా అరెస్టు

**ప్రజాశక్తి - భవానీపురం (విజయవాడ)**

మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలను సవాలు చేస్తూ మాజీ మంత్రి దేవినేని ఉమా మంగళవారం కృష్ణా జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద దీక్షకు పూనుకున్నారు. దీక్షకు వెళుతున్న ఆయనను పోలీసులు అరెస్టు చేసి పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సోమవారం గొల్లపూడిలో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొడాలి నాని తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాజీ మంత్రి దేవినేని ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి సభలో ప్రతిసవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గొల్లపూడిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద దీక్ష చేస్తానని, ముఖ్యమంత్రిగానీ, మంత్రి కొడాలి నాని గానీ, దమ్ముంటే తనను టచ్ చేయాలన్నారు. దీంతో పోలీసులు ముందుస్తుగా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. దీక్షకు వస్తున్న ఉమాను అరెస్టు చేశారు. విడుదలైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుతోపాటు పార్టీ నేతలను కొడాలి నాని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గొల్లపూడిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తాను దీక్ష చేపడతానంటే పోలీసులు ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వంశీ పాలాభిషేకం

దేవినేని ఉమా అరెస్టు అనంతరం గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ గొల్లపూడిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్దకు వచ్చారు. టిడిపి నేతలు అవలంబిస్తున్న రాజకీయాలతో ఎన్‌టిఆర్ విగ్రహం మైలుపడిందంటూ ఆ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ చనిపోవటానికి చంద్రబాబు పాత్ర ఎంత ఉందో ప్రజలకు తెలుసన్నారు. దేవినేని ఉమా తన వదిన మృతికి బాధ్యుడని ఆరోపించారు. అలాంటి వారు టిడిపిలో ఉంటూ ఎన్‌టిఆర్ ఆత్మ ఘోషించేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# ఆర్ఇసిఎస్‌ను డిస్కంలో విలీనం చేయొద్దు

**ఇపిడిసిఎల్ డిఇఇ కార్యాలయం ఎదుట ధర్నా**

ఇపిడిసిఎల్ డిఇఇ కార్యాలయం ధర్నా చేస్తున్న సిపిఎం, రైతు నాయకులు

**ప్రజాశక్తి - అనకాపల్లి (విశాఖ)**

కశింకోట ఆర్ఇసిఎస్ (గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ)ను డిస్కంలో విలీనం చేసే ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యాన మంగళవారం అనకాపల్లి ఎపిఇపిడిసిఎల్ డిఇఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్‌మీటర్లు బిగించే ప్రతిపాదన విరమించుకోవాలని, కశింకోట ఆర్ఇసిఎస్‌ను సహకార రంగంలోనే కొనసాగించాలని కోరారు. రాజకీయ నాయకుల జోక్యంతోనే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ మూత పడిందని, అదే తరహాలో ఆర్ఇసిఎస్‌ను కూడా భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. ఆర్ఇసిఎస్‌లో దోచుకున్న డబ్బులను పంచుకోవడంలో వివాదాలు తలెత్తడంతో విలీనానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఇసిఎస్‌ను బోర్డులో విలీనం చేసే ప్రతిపాదన విరమించుకోకపోతే నడిరోడ్డులోనే రైతులు, ప్రజలు నిలదీసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మళ్ల సత్యనారాయణ, గంటా శ్రీరామ్, రైతు నాయకులు బాలు గాడి తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడా గంగరాజు

- వారంలో ఇవ్వకుంటే మేమే దున్నుకుంటాం
- భూ హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ హెచ్చరిక

**ప్రజాశక్తి - పీలేరు రూరల్**

'పీలేరులో పారిశ్రామిక వాడ కోసం బలవంతంగా లాక్కున్న భూములను పక్షం రోజుల్లో తిరిగి ఇవ్వాలి, లేదంటే భూములను మేమే దున్నుకుంటాం' అని భూ హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ హెచ్చరించింది. మంగళవారం బోదేశావలి దర్గా ప్రాంగణంలో కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడా గంగరాజు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రాజు మాట్లాడారు. మండలంలో 754 ఎకరాలను పరిశ్రమల కోసం తీసుకుని, ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి ఉద్యోగం ఊసే లేకుండా పోయిందన్నారు. ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములను తిరిగి రైతులకు అప్పగించాల్సిందేనని అన్నారు. గత కొన్నేళ్లుగా తమ భూములు తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకపోవడం వల్లనే రైతులందరూ ఐక్యమై పోరాటానికి సిద్ధమయ్యారని తెలిపారు. రైతులకు భూములు తిరిగి ఇచ్చేంత వరకూ అన్ని సంఘాలు అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం తహశీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు వెంకట రమణారెడ్డి, ఎస్‌కె బాషా, అహ్మద్‌బాషా, రహమతుల్లా బేగ్, రెడ్డెప్పరెడ్డి, ఖాజాపీర్ పాల్గొన్నారు.

# సెన్సెక్స్ భారీ ర్యాలీ

**న్యూఢిల్లీ :** పలు కార్పొరేట్ కంపెనీలు డిసెంబర్ త్రైమాసికంలో ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను నమోదు చేయడానికి తోడు అంతర్జాతీయ సానులకూల పరిణామాల మధ్య మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 834 పాయింట్లు పెరిగి 49,398కి చేరింది. దీంతో ఇంతక్రితం రెండు రోజుల నష్టాలను పూడ్చుకున్నట్లయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 239.85 పాయింట్లు రాణించి 14,521 వద్ద ముగిసింది. నిఫ్టీలోని 50 సూచీల్లో 46 స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచీ 2.3 శాతం, స్మాల్ క్యాప్ 1.6 శాతం చొప్పున పెరిగాయి. బజాజ్ ఫినాన్స్, సన్ ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సూచీలు గరిష్టంగా 3 - 6 శాతం మేర పెరిగి మార్కెట్లకు ప్రధాన మద్దతును అందించాయి.

# స్టార్టప్‌లకు కేరళ చేయూత

**తిరువనంతపురం :** తమ రాష్ట్రంలోని స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతును ఇవ్వడానికి కేరళ ప్రభుత్వం ప్రత్యేకంగా వెంచర్ కాపిటల్ (విసి) ఫండ్‌ను ఏర్పాటు చేసే కసరత్తులో ఉంది. ఎంటర్‌ప్రైజ్ ఫౌండర్స్ నిర్వహించిన కేరళ స్టార్టప్ మిషన్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరాయి విజయన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, కేరళ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (కెఎస్ఐడిసి)లు కలిసి విసి ఫండ్‌ను అందించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. దీని ద్వారా పాలసీ ద్వారా స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతు లభించనుందన్నారు.

# విదేశీ పెట్టుబడుల నిబంధనల్లో మార్పులు

- ఇ- కామర్స్ రంగంపైనే దృష్టి

**న్యూఢిల్లీ :** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనల్లో మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. ముఖ్యంగా ఇ-కామర్స్ రంగ ఎఫ్‌డిఐల్లో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని ఓ ప్రభుత్వాధికారి పేర్కొన్నట్లు రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. ప్రధానంగా అమెజాన్, మరో కంపెనీ ఫ్లిప్‌కార్ట్‌ను సొంతం చేసుకున్న వాల్‌మార్ట్‌లను ఇరుకున పెట్టే విధంగా మార్పులు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆన్‌లైన్ పోర్టళ్లలో అమ్మకం, కొనుగోలుదారులను కలపడానికి మాత్రమే అనుమతి ఉంది. ఆయా ఉత్పత్తులు సొంతగా కలిగి ఉండటం, ఆయా వేదికల్లో ప్రత్యక్షంగా విక్రయించడానికి వీలు లేదు. దీంతో ఆయా కంపెనీలు కొన్ని పెద్ద విక్రయదారులతో ఒప్పందాలు చేసుకొని.. అందులో పరోక్షంగా వాటా కలిగి ఉన్నాయి. ఆయా ఉత్పత్తులను విక్రయిస్తున్నాయి. కాగా ఈ నిబంధనల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. అమెజాన్, వాల్‌మార్ట్‌ల పెట్టుబడులకు అనుగుణంగా ఇ-కామర్స్ నిబంధనల్లో 2018 డిసెంబర్‌లో బిజెపి ప్రభుత్వమే నిబంధనలు మార్చింది. దీంతో ఆయా ఆన్‌లైన్ పోర్టళ్లకు విక్రయదారుల సంస్థల్లోనూ 25 శాతం వరకు ఈక్విటీ వాటా ఉండేలా అనుమతించింది. తాజాగా ఈ నిబంధనల్లో మార్పులు చేపట్టాలని భావించడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు ఒత్తిడికి గురి కానున్నాయి. గత నెలలోనే ఇ-కామర్స్ కంపెనీల పెట్టుబడులు, నిబంధనలపై అంతర్గత సమావేశం జరిగిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ యేగేష్ బవేజా తెలిపారు. అయితే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఆయన వెల్లడించలేదు. కాగా ఈ రంగంలోని అతిపెద్ద కంపెనీ అమెజాన్ ప్రతిపాదనలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. 2019లో ఆన్‌లైన్ మార్కెట్ 30 బిలియన్ డాలర్లు (దాదాపుగా రూ.2.25 లక్షల కోట్లు)గా ఉంది. 2026 నాటికి 200 బిలియన్ డాలర్ల(దాదాపుగా రూ.15 లక్షల కోట్లు)కు చేరనుందని ఏజెన్సీ ఇన్వెస్ట్ ఇండియా అంచనా వేసింది. కాగా ఈ మార్కెట్‌పై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఇప్పటికే కన్నేసిన విషయం తెలిసిందే. ఇ-కామర్స్ విదేశీ పెట్టుబడుల నిబంధనల మార్పులు ముఖేష్ అంబానీకి చెందిన జియో మార్ట్‌కు మద్దతు చేసేలా ఉండొచ్చని నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్యూచర్ గ్రూపులోని కొన్ని అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అమెజాన్‌కు మైనారిటీ వాటా ఉన్న విషయం తెలిసిందే. కాగా ముకేష్ అంబానీ ఇటీవల కాలంలో ప్యూచర్ గ్రూపు కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకోగా.. తమ అనుమతి లేకుండా డీల్ ఎలా కుదుర్చుకుంటారంటూ అమెజాన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో అమెజాన్‌ను ఇరకాటంలో పెట్టడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి ఒత్తిడిలు పెంచుతోందన్న రిపోర్ట్‌లు వస్తోన్నాయి. ఇదే క్రమంలో తాజా నిబంధనలు తెరపైకి వస్తుండొచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఉన్మాది కిరాతకానికి యువతి బలి

## ప్రేమను నిరాకరించిందని దారుణంగా హత్య

**ప్రజాశక్తి- పెనుమూరు, జీడీనెల్లూరు (చిత్తూరు జిల్లా)**

గాయత్రి

తన ప్రేమను నిరాకరించిందన్న కోపంతో యువతిని కిరాతకంగా ఒక ఉన్మాది హత్య చేశాడు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు నియోజకవర్గం పరిధిలో ఈ దారుణం మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... పెనుమూరు మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన గాయత్రి (20), పూతలపట్టు మండలం చింతమాకులపల్లి గ్రామానికి చెందిన ఢిల్లీబాబు (19) ప్రేమించుకున్నారు. గతేడాది డిసెంబర్ 11న వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. తమ కుమార్తె కనిపించడం లేదని గాయత్రి తల్లిదండ్రులు పెనుమూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు డిసెంబర్ 13న గాయత్రిని, ఢిల్లీబాబును స్టేషన్‌కు పిలిపించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అబ్బాయి మైనర్ కావడంతో నచ్చజెప్పి ఎవరి ఇళ్లకు వారిని తిరిగి పంపించారు. తల్లిదండ్రులు గాయత్రికి నచ్చజెప్పడంతో అప్పటి నుంచి ఢిల్లీబాబు ప్రేమను ఆమె నిరాకరించింది. దీంతో, మంగళవారం మధ్యాహ్నం పెనుమూరు నుంచి సంతకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న గాయత్రిని ఢిల్లీబాబు దారిలో కాపుగాచి అటకాయించాడు. ప్రేమను నిరాకరించినందుకు అతి కిరాతకంగా, విచక్షణా రహితంగా కత్తితో గొంతుకోసి, కడుపుపై పలుమార్లు పొడిచి పరారయ్యాడు. వేలూరులోని సిఎంసిలో చికిత్స పొందుతూ గాయత్రి మృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఢిల్లీబాబు కోసం గాలిస్తున్నారు.

# సామాజిక రుగ్మతలపై వేమన అక్షర బాణాలు

- గుంటూరు కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్

**ప్రజాశక్తి - యడ్లపాడు (గుంటూరు జిల్లా)**

సామాజిక రుగ్మతలపై వేమన అక్షర బాణాలు సంధించారని, ప్రపంచ తత్వవేత్తల్లో వేమనను ప్రజా తత్వవేత్తగా పేర్కొనొచ్చని గుంటూరు జిల్లా కలెక్టర్ ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్ అన్నారు. శ్రీ బాలభారతి, కొండవీడు కోట అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యాన గుంటూరు జిల్లా యడ్లపాడులోని కొండవీడు కోటలో ప్రజాకవి వేమన జయంతిని మంగళవారం నిర్వహించారు. తొలుత వేమన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగు సాహితీ రంగానికి వేమన పద్యాలు గొప్ప సంపదని, ఆటవెలది పద్యాల రూపంలో సామాన్యులకు అర్థమయ్యేలా అద్భుత కవిత్వం అందించారని కొనియాడారు. మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం వేమన జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ అందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే విడదల రజిని మాట్లాడుతూ కొండవీడు కోట అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీల్లో వేమన పద్యాల పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో నూతన చైతన్యం నింపుతామని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ప్రకటించారు.

**Laurus Labs Limited**
CIN: L24239AP2005PLC047518
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam – 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad – 500 034, Telangana
Phone: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**NOTICE**

**NOTICE** is hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Thursday, January 28, 2021, inter-alia,

- to consider and approve the Un-Audited Financial Results of the Company for the quarter and nine months ended December 31, 2020;
- to consider the proposal for payment of 2nd Interim Dividend for FY 2020-21and fixation of record date for determining the eligibility of shareholders (if approved).

Further the Notice is also available on the website of the Company at www.lauruslabs.com

By Order of the Board
For **Laurus Labs Limited**
Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date : January 19, 2021

**ఫారం నం. ఐఎన్‌సి - 26**
**[కంపెనీల (ఇన్‌కార్పోరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30ని అనుసరిస్తూ]**
**ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ నమోదిత కార్యాలయం మార్పు కొరకు వార్తాపత్రికలో ప్రచురించిన ప్రకటన**

**బిఫోర్ ది రీజినల్ డైరెక్టర్**
**సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్**

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ - సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్ - రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో

**మరియు**

**గ్రీన్‌ఫించ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్** విషయంలో (సిఐఎన్: U34300AP2018PTC109394) నమోదిత కార్యాలయం డో.నం:54-19-11/2, 2వ లేను జయప్రకాష్‌నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా., ఆంధ్రప్రదేశ్ 520008 ఇన్ .......(పిటిషనర్ కంపెనీ)

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం"** నుండి **"తెలంగాణ రాష్ట్రాని"**కి తన నమోదిత కార్యాలయంను మార్చుటకు కంపెనీకి వీలుగా **జనవరి 18, 2021**న కంపెనీ తన నమోదిత కార్యాలయం వద్ద జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద ప్రత్యేక తీర్మానాలు జారీ చేస్తూ మెమోరిండమ్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రత్యామ్నాయ నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్‌కి దరఖాస్తుచేయుటకు కంపెనీ ప్రతిపాదించింది.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు వలన ఏ వ్యక్తి ఆసక్తికైనా భంగం వాటిల్లుతుందని భావించిన యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు మరియు అతని/ఆమె యొక్క ఆసక్తిని తెలియజేస్తూ, ఫైలింగ్ ఇన్వెస్టర్ కంప్లెయింట్ ఫారం ద్వారా మద్దతుగా అతని/ఆమె అభ్యంతరాలను ఎంసిఎ-21 పోర్టల్ (**www.mca.gov.in**) లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్-500 068, తెలంగాణ వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల లోపల దిగువ సూచించిన చిరునామా వద్ద గల దరఖాస్తు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయంనకు ఒక ప్రతితో పాటు పంపించవలెను:

టు,
ది డైరెక్టర్స్
గ్రీన్‌ఫించ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 54-19-11/2, 2వ లేను,
జయప్రకాష్‌నగర్ విజయవాడ,
కృష్ణా జిల్లా. ఎపి-520008, ఇన్.
తేది: 20.01.2021, ప్రదేశం: విజయవాడ

**గ్రీన్‌ఫించ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున**
**సం/-**
**చిన్నా అయ్యన్న పోలుకంటి**
**డైరెక్టర్**
**డిఐఎన్:08244459**

# పెరుగుతున్న అంతుచిక్కని వ్యాధి బాధితులు

## కొత్తగా తొమ్మిది మందికి లక్షణాలు

**ప్రజాశక్తి - భీమడోలు, ఏలూరు కల్చరల్ (పశ్చిమగోదావరి)**

పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న బాధితుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. మంగళవారం మరో తొమ్మిది మంది వ్యాధి బారిన పడ్డారు. గత ఐదు రోజుల్లో సుమారు 27 మంది కళ్లు తిరగడం, మూర్చ వంటి లక్షణాలతో పూళ్ల పిహెచ్‌సిలో చేరారు. ఈ నెల 15, 16 తేదీల్లో రోజుకు ఇద్దరు చొప్పున ఫిట్స్ లక్షణాలతో ఆసుపత్రికి రాగా చికిత్స అందించామని, తాజాగా ముగ్గురు బాధితులను మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలిపారు. బాధితులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా వచ్చిన బాధితులు చికిత్స పొంది ఆరోగ్యం మెరుగుపడటంతో వెళ్లిపోయారని చెప్పారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించేందుకు పిహెచ్‌సిలో అదనపు బెడ్లు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు. వైద్య బృందాన్ని, 108 వాహనాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

# కంకణాపల్లి మరణాలపై విచారణ

**ప్రజాశక్తి-పాచిపెంట (విజయనగరం జిల్లా)**

విజయనగరం జిల్లా పాచిపెంట మండలంలోని కర్రివలస పంచాయతీ కంకణాపల్లిలో వింతవ్యాధుల కారణంగా వరుస మరణాలు సంభవించిన నేపథ్యంలో ఐటిడిఎ పిఒ ఆర్.కూర్మనాథ్ వైద్యసిబ్బందితో కలిసి మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. వరుస మరణాలపై ఆరా తీశారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. వెంటనే రక్త పరీక్షలు చేసి, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సౌకర్యం సత్వరం ఏర్పాటు చేయాలని సంబంధిత ఆధికారులకు సూచించారు. భవిష్యత్తులో గిరిజనులు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అందరికీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో అనుమానిత కేసులు ఉంటే ఆయా గ్రామాల్లో కూడా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

Fullerton Grihashakti
Iraada hai toh Raasta hai

**ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**కార్పొరేట్ కార్యాలయం:** అంతస్తు 5 & 6, బి-వింగ్, సుప్రీం ఐటి పార్క్, సుప్రీం సిటీ, పోవాయి, ముంబాయి-400076.
**నమోదిత కార్యాలయం:** మెగ్ టవర్స్, అంతస్తు 3, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లి హై రోడ్, మదురవోయల్, చెన్నై-600095.
**శాఖ కార్యాలయం:** 4వ అంతస్తు, బ్రిజ్ తరంగ్ బిల్డింగ్, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్-500016.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం నోటీసు**

**ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తు(ల) యొక్క అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకం నోటీసు.**

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖ/చార్జ్డ్ చేసినారు, **ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోబడి, దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి **ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద పేర్కొన్న బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు **"ఏది ఎక్కడ ఉందో", "ఆ ప్రకారంగా" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" మరియు "ఎలాంటి సహాయం లేకుండా"** విక్రయించబడును. రిజర్వ్ ధర, బయానా (ఇఎండి) మరియు బయానా డిపాజిట్‌ల చివరి తేది దిగువన పేర్కొనబడినాయి:

**1) ఇ-వేలం తేది & సమయం: 06.02.2021న ఉ.11:00 గం.ల నుండి మ.01.00 గం.ల వరకు (అపరిమిత పొడగింపు ప్రతి 5 నిమిషాలతో)**
**2) పాల్గొనే రిక్వెస్ట్ లెటర్/కెవైసి డాక్యుమెంట్‌లు/ఇఎండి రుజువు యొక్క దాఖలు, ఇతరత్రములు, కొరకు తేది మరియు సమయం: 05.02.2021.**

| లోను ఎ/సి.నం.తో రుణగ్రహీత(లు)/హామీదారుడు(లు) పేరు. | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| **లోను ఎ/సి.నం.: 605707210298714**<br>**(1) శ్రీమతి గొల్ల అరుణ కుమారి భర్త అదే విధంగా లేటు శ్రీ గొల్ల వెంకటేశ్వరరావు యొక్క చట్టబద్ధ వారసురాలు;**<br>**2) శ్రీ గొల్ల ఉదయ సారథి కుమారుడు అదే విధంగా లేటు శ్రీ గొల్ల వెంకటేశ్వరరావు యొక్క చట్టబద్ధ వారసుడు;**<br>**3) మారుతి ట్రేడర్స్**<br>**చిరునామా 1:-** డో నం 6-250, కొత్త యాదవల బజార్, సాయిబాబా గుడి పక్కన-అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు-522034; **చిరునామా 2:-** డో.నం.53/1ఎ, కొత్త యాదవల బజార్, సాయిబాబా గుడి పక్కన-అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు-522034; **చిరునామా 3:-** C/o మారుతి ట్రేడర్స్, 7-208, అమరావతి రోడ్, గోరంట్ల గుంటూరు-522034 | **తేది: 27.07.2020**<br>**రూ.27,73,295.17**<br>(రూ. ఇరవై ఏడు లక్షల డెబ్బై మూడువేల రెండువందల తొంబై ఐదు రూపాయాలు మరియు పదిహేడు పైసలు) |

**సెక్యూర్డ్ అస్సెట్ వివరణ**

"ఎ" **షెడ్యూల్:** గోరంట్ల గ్రామం మరియు గ్రామపంచాయత్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా వద్ద ఉన్నటువంటి ప్లాట్ నం.1 భాగం, ప్లాట్ నం.2 భాగం మీద నిర్మితమైన (3 ఎకరాల 52 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని డీమార్కెషన్ నం: 53/1ఎ, 9లోని స్థలం యొక్క 146.69 చ.గజాలు లేదా 122.57 చ.మీటర్లు కలిగిన ఇంటి నం.53/1ఎ యావత్తు, **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్; **దక్షిణం:** ఇతరుల ఆస్థి; **పడమర:** గొల్ల శివశంకరరావు ఆస్థి మరియు **ఉత్తరం:** ఇతరుల ఆస్థి.

| | | |
|---|---|---|
| **రిజర్వ్ ధర: రూ.25,30,000/-**<br>(రూ. ఇరవై ఐదు లక్షల ముప్పై వేల రూపాయాలు) | **బయానా: రూ.2,53,000/-**<br>(రూ. రెండు లక్షల యాభై మూడువేల రూపాయాలు) | **బిడ్ పెంపుదల విలువ: రూ.50,000/-**<br>(రూ. యాభై వేల రూపాయాలు) |

విక్రయం యొక్క నియమాలు మరియు నిబంధనల వివరాలకు, ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ **www.grihashakti.com (క్విక్ లింక్‌లో - ఇ-వేలం)** లో ఏర్పరిచిన లింక్‌కు దయచేసి చూడండి.

**కాగోరు బిడ్డర్‌లు సంప్రదించుటకు:-**
**1. శ్రీ శిరీష్ అర్రం, మొబైల్ నం.7702003623, ఇ-మెయిల్ ఐడి: shireesh.arram@grihashakti.com**
**2. శ్రీ అశోక్ కుమార్ మందా మొబైల్ నం.9892294841**

ప్రదేశం: గుంటూరు
తేది: **19.01.2021**

**సం/- అధీకృత అధికారి,**
**ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**